05ATP03_05ATP03.qxd 03-09-2025 PM 10:51 Page 1



## గోడౌన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి



గోడౌన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన గోడౌన్‌ను బుధవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రారంభించారు. తాడిపత్రి రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో తాడిపత్రి మార్కెట్ యార్డ్‌లోని రూమ్ నెంబర్ 37లో ఏర్పాటు చేసిన గోడౌన్‌ను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సహకార సంఘం డైరెక్టర్లు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే జె.సి



విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గత నెల 26న విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి.గౌసియాను బుధవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. అలాగే ముంబయిలో జరగనున్న జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో కూడా విజయం సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, నోడల్ అధికారి రాజేష్‌చౌదరి, సూపర్‌వైజర్ రమణ, సిబ్బంది మురళి, రిడ్స్ సిబ్బంది నరేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నాయకులను గుంతకల్లు ఎమ్మెల్యే దూషించడం తగదు

- ఏపి రైతు సంఘం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న రాజారాంరెడ్డి

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దూషించడం తగదని రైతు సంఘం మండల కార్యదర్శి రాజారాంరెడ్డి, అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు శిరీష, రైతు సంఘం మండల కమిటీ సభ్యురాలు ప్రమీలమ్మ పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుత్తి, పామిడి మండలాల పరిధిలోని ఐదు గ్రామాల్లో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను రెన్యూ విక్రమ్ అనే సంస్థ ఏర్పాటు చేస్తోందని దీనికి లీజు పద్ధతిలో భూ సేకరణ సాగుతోందని ఈ నేపథ్యంలో భూములను పరిశీలించేందుకు వెళ్లిన ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలను ఎమ్మెల్యే ఫోన్‌లో దూషించడం సరికాదన్నారు. దీనిపై రైతు సంఘం భయపడదని వారు స్పష్టం చేశారు.

## బుగ్గరామలింగేశ్వరునికి 1,116 లడ్డూలతో అలంకరణ

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వర స్వామిని బుధవారం లడ్డూలతో అలంకరించారు. భాద్రపదమాసం ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం 1,116 నేతి లడ్డులతో అలంకరించి మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంల ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

- రూ.14,500 స్వాధీనం

**పుట్లూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మండలంలోని గాండ్లపాడు గ్రామ శివారులోని ముళ్లపొదల్లో జూదమాడుతున్న వారిని అరెస్ట్ చేసినట్లు ట్రైనీ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 14,500 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ట్రైనీ ఎస్ఐ తెలిపారు.

## రైతు మృతి

**పుట్లూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మండలంలోని పి.చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు పుట్లూరు పెద్దారెడ్డి బుధవారం మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. పుట్లూరు పెద్దారెడ్డి దాదాపు 7 ఎకరాల్లో అరటి, మొక్కజొన్న పంటలు సాగు చేసేవాడు. ఈ క్రమంలో గ్రామస్తులు, పరిచయం వున్న వారి వద్ద నుండి అధికంగా అప్పులు చేయాల్సి వచ్చింది. దీంతో అప్పుల భారాన్ని తట్టుకోలేక జీవితంపై విసుగుచెంది గత నెల 28వతేదీన పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు అతన్ని వైద్య పరీక్షల నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి అనంతపురం ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు సెయింట్ జాన్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స కోసం డబ్బుల కొరత కారణంగా డిశ్చార్జ్ అయి బుధవారం ఇంటికి తిరిగి వస్తుండగా పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్దకు రాగానే శ్వాస ఆడక మృతి చెందాడు. మృతుని భార్య వీణ ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

## టిడిపి కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**తనకల్లు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



భీమన్న అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు మండలం దిగువ తొట్లిపల్లి పంచాయతీ ముల్లోళ్ళపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త భీమన్న అధిక అప్పుల భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం జరిగిన భీమన్న అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భీమన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా వుండాలని మీ కుటుంబానికి అండగా వుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో మంచి కార్యకర్త మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు ఎవరూ తెచ్చుకోకూడదని ధైర్యంగా వుండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సిఇఒ



సిబ్బందికి సూచనలు ఇస్తున్న సిఇఒ

**యల్లనూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం జిల్లా పరిషత్ సిఇఒ శివశంకర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్తను సేకరించి సిబ్బంది తడి పొడి చెత్త వేరు చేసే ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సంపద సృష్టి కేంద్రాల తొట్లల్లో తడి చెత్త కుళ్ళబెట్టి వానపాములు వదిలి వర్మీకంపోస్టు తయారు చేయడం ద్వారా పంచాయతీ ఆదాయం సృష్టించుకోవచ్చున్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి అధికారాలుతో మాట్లాడుతూ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఏవైనా పెండింగ్ పనులు వున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి మనోహర్‌బాబు, సూపరింటెండెంట్ వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సలీం, ఏపిఒ ఓబిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 6న బళ్లారికి బసవ సంస్కృతి రథయాత్ర : ఎస్ పన్నరాజ్




పత్రికా గోష్టిలో మాట్లాడుతున్న సిరిగేరే పన్నా రాజు

**బళ్లారి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

బసవన్న తత్వ సిద్ధాంతాలు, విశ్వ మానవాళికి ఆయన చాటి చెప్పిన ధర్మసందేశాలు శరణ సంస్క ృతిని ప్రతి ఇంటికి తీసుకెళ్లడానికి, సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 31 వరకు బసవకళ్యాణ్ నుండి బెంగళూరు వరకు 30 రోజుల బసవ సంస్క ృతి అభియాన్ రథయాత్ర జరుగుతుందని సిరిగేరి పన్నరాజ్ తెలిపారు. నగరంలోని పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శరణ్ సంస్క ృతిని ప్రపంచీకరించడానికి బసవన్న జన్మస్థలం బసవన్న బాగేవాడి నుండి బసవ సంస్క ృతి అభియాన్ ప్రారంభించబడుతుంది. సెప్టెంబర్ 6న, బళ్లారిలోని సంగనకల్లు రోడ్డులోని కెఆర్ఎస్ కల్యాణ మంటపం సమీపంలో రథయాత్ర చేరుకుంటుంది, అక్కడి నుండి వందలాది మోటార్ బైక్‌ల ర్యాలీతో నగరంలోని అధిదేవత దుర్గమ్మ ఆలయం వరకు ఊరేగింపు ప్రదర్శన జరుగుతుందన్నారు. రాయల్ సర్కిల్ మరియు మోతి సర్కిల్‌కు చేరుకుని అక్కడ బసవన్న విగ్రహానికి పూలమాల వేస్తారని ఆయన చెప్పారు.అనంతరం వారు వాల్మీకి సర్కిల్‌కు వెళ్లి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి, కిత్తూరు రాణి చెన్నమ్మ పాఠశాలలో నిర్వహించే వేదిక కార్యక్రమానికి రథోత్సవాన్ని తీసుకువెళతారని, ఆపై వేదిక కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు.

సాయంత్రం, రథోత్సవం దుర్గమ్మ ఆలయం నుండి బయలుదేరి బసవభవన్ చేరుకుంటుంది, అక్కడ మహంత ప్రభు స్వామి శరణరు సాహిత్య రచనలు సంస్క ృతి అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇస్తారు. ప్రేమక్క అంగడి భైలహోంగళ శరణుల ధర్మం యొక్క నిజమైన అభ్యాసాలు అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇస్తారు. సానెహల్లికి చెందిన శివసంచార్ బృందం జంగమల మదిలో అనే కన్నడ నాటక ప్రదర్శన ఉంటుందని ఆయన అన్నారు.

## ధనియాల చెరువు, వంకమద్ది గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నంబులపూలుకుంట మండలంలోని ధనియాల చెరువు, వంకమద్ది గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి సాగు చేస్తున్న రైతు పొలాలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు వెంకట్ రెడ్డి సాగు చేసే వరి పొలాన్ని సందర్శించి, ప్రస్తుతం సాగు దశను బట్టి 30-45 రోజుల పంట కాలంలో ఉన్న వరి పొలాల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై క్లుప్తంగా వివరించారు. ఇందులో భాగంగా వరిలో అక్కడక్కడ రసం పీల్చే పురుగులు, ఆకుముడుత పురుగు, పొటాష్ లోపం ఉన్నట్లు గమనించారు. లోప నివారణకై ఆసిపేట్ 2గ్రా/లీ అలాగే పొటాష్ లోప నివారణకై ఎకరానికి 30 కేజీల చొప్పున మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చల్లుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం యూరియా సమస్యను అధికమించడానికి నానో యూరియా వాడకం చేసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఇఫ్కో సంస్థ నూతనంగా అందిస్తున్న నానో ఏరియా ద్వారా రైతులకు అధిక ఖర్చు, రవాణా ఖర్చు, శ్రమ తగ్గుతుందని ఈ 500ఎంఎల్ బాటిల్ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని 500 ఎంఎల్ (240 రూపాయలు) ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాలో నత్రజని 80 శాతం ఉంటుందని అన్నారు. ఈ విధంగా పిచికారి చేయడం వలన ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా మొక్కలకు నేరుగా నత్రజని అందిస్తుందని అలాగే వేస్టేజ్ తక్కువ అవుతుందని తెలిపారు. అలాగే వరి నాట్లు వేసిన రైతులందరూ కాలి బాటలు రెండు మీటర్లకు ఒక అడుగు చొప్పున తూర్పు పడమరగా ఏర్పాటు చేసుకోవాలని దీని వలన పురుగుమందు స్ప్రే కానీ, ఎరువులు చల్లుకోవడానికి సౌకర్యవంతంగా ఉండి దోమపోటు నివారణకు సులభతరం అవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారితో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## నూతన చైర్మన్‌కు సన్మానం చేసిన టిడిపి నాయకులు



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నూతనంగా కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకారసంఘం అధ్యక్షుడు గణేష్, మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, డీలర్లు రమేష్, మోహన్, తమ్మడేపల్లి పంచాయతీ కన్వీనర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, టిడిపి సీనియర్ నాయకులు తమ్మడేపల్లి హను మంతరాయ, అగ్రహారం సిద్దేశ్,వలస రామమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## నేడు విఎస్‌కేవి 13వ స్నాతకోత్సవం

- ముగ్గురికి గౌరవ డాక్టరేట్ ల ప్రధానం



పత్రికా గోష్టిలో మాట్లాడుతున్న వైస్ ఛాన్స్ లర్ మునిరాజు

**బళ్లారి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)**

విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయంలోని ఓపెన్‌ఎయిర్ థియేటర్‌లో జరుగుతుందని వైస్ ఛాన్స్ లర్ మునిరాజు తెలిపారు. బుధవారం నాడు పత్రికా గోష్టి లో మాట్లాడిన ఆయన ఈ స్నాతకోత్సవాన్ని గవర్నర్ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రారంభిస్తారన్నారు.

న్యూఢిల్లీలోని ఇంటర్‌యూనివర్సిటీ యాక్సిలరేటర్ సెంటర్ డైరెక్టర్ అవినాష్ చంద్ర పాండే స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు. కర్ణాటక ప్రభుత్వ ఉన్నత విద్యా మంత్రి మరియు బళ్లారిలోని విజయనగర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఎం సి సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునిరాజు, రిజిస్ట్రార్ సి. నాగరాజు, వాల్యుయేషన్ రిజిస్ట్రార్ ఎన్ ఎం సాలి సిండికేట్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్స్, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు అధ్యక్షత వహిస్తారు. ఈ స్నాతకోత్సవంలో అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగాలకు చెందిన 42 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 59 మంది పరిశోధనా స్కాలర్లకు డాక్టరేట్ డిగ్రీలు, 155 మంది విద్యార్థులకు ర్యాంక్ సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు.

## ప్రభుత్వ స్టాక్ పాయింట్ నుంచి హోటల్‌కు రవాణా అవుతున్న రేషన్ బియ్యం

- ప్రేక్షక పాత్ర వహిస్తున్న తనకల్లు సివిల్ సప్లై అధికారులు - హల్‌చల్ చేస్తున్న కింది స్థాయి ఉద్యోగి



ద్విచక్ర వాహనంలో ప్రభుత్వ బియ్యాన్ని హోటల్స్‌కు సరఫరా చేస్తున్న దృశ్యం,



హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సిఎస్‌డిటి వెంకటరెడ్డి

**కదిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడు మూడు పూటలు పస్తులుండకూడదన్న ఉద్దేశ్యంతో సబ్సిడిపై రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 20 తేది నుంచి 1వ తేది వరకు సంబంధిత స్టాక్ పాయింట్ల నుంచి స్టోర్ డీలర్లకు రవాణా చేస్తారు. రవాణా చేసిన బియ్యాన్ని 1వ తేది నుంచి 15వ తేది వరకు లబ్దిదారులకు డీలర్లు పంపిణీ చేస్తున్నారు. అయితే తనకల్లు మండలంలో స్టాక్ పాయింట్ నుంచి అమడగూరు 9 షాపులకు, తనకల్లు 44 షాపులు, నల్లచెరువు 18 షాపులకు తనకల్లు స్టాక్ పాయింట్ నుంచి బియ్యం సరఫరా చేస్తున్నారు. అయితే అక్కడ పని చేస్తున్న కింది స్థాయి ఉద్యోగి డీలర్లకు సరఫరా చేయాల్సి బియ్యాన్ని, స్టాక్ పాయింట్ నుంచి నేరుగా హోటళ్లకు ప్రతి నెలా సరఫరా చేస్తూ పెద్ద మొత్తంలో దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బియ్యం నేరుగా హోటళ్లకు సరఫరా చేస్తున్న వీడియో బుధవారం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో హుటా హుటిన తనకల్లు తహశీల్దారు షాబుద్దిన్, సివిల్ సప్లై డిడికి బియ్యం హోటల్‌కు రవాణా అవడంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో సిఎస్‌డిటి వెంకటరెడ్డి, హోటల్‌ను తనకల్లు మండల కేంద్రంలోని హోటల్‌లోతనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 169 కెజిల రేషన్ బియ్యం ఉ న్నట్లు గుర్తించి సీజ్ చేశారు. ఇదే విషయాన్ని హోటల్ యజమాని మాట్లాడుతూ.. తనకు స్టాక్ పాయింట్‌లో విధులు నిర్వహిస్తున్నకింది స్థాయి ఉద్యోగి ప్రతి నెలా విక్రయిస్తున్నాడని తనకు రేషన్ బియ్యం అన్న విషం తెలియదని అధికారులకు వివరించారు. రేషన్ బియ్యాన్ని హోటళ్లకు సరఫరా చేస్తూ 169 కెజిల సీజ్ చేసిన బియ్యం నివేదికను ఉన్నతాధికారులకు పంపి కింది స్థాయి ఉద్యోగిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సిఎస్‌డిటి వెంకటరెడ్డి తెలిపారు.

## వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర



వివాహానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**నల్లమాడ సెప్టెంబర్ 03 ప్రభాతవార్త**

నల్లమాడకు చెందిన టీడీపీ నాయకులు నరసపు గంగులప్ప కుమారుడు మధు వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కేంద్రంలోని షాదీఖానాలో బుధవారం వరుడు నరసపు మధు, వధువు అనుల వివాహానికి ఎమ్మెల్యే సింధూర రెడ్డి తో పాటు స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహానికి విచ్చేసిన వారందరిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంతో అప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మైలే శివశంకర్, సర్పంచ్ భారతి,సింగిల్ విండో అధ్యక్షులు గద్దం రమణారెడ్డి, కేశవ రెడ్డి, సలాం ఖాన్,బుట్టి నాగభూషణం, అబ్బాస్ ఖాన్, మంజునాథ్ రెడ్డి,శివారెడ్డి, లక్ష్మన్న,మణిమాల, మైలే రామచంద్ర, పాపారాయుడు,అరవింద్, బాబావలి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

సంఘసేవకుడు జ్యోతీరావ్‌పూలే, రచయిత్రి సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు మండల కేంద్రంలో స్థలం కేటాయించాలని కోరుతూ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు బుధవారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ....బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆదేశాల మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చామనానరు. పూలే దంపతులు భారతదేశంలో సంఘ సంస్కరణ, మహిళలు, నిమ్న వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరచిపోలేనివన్నారు. వారు చేసిన సేవలు చిరకాలం ప్రజలకు గుర్తుండాలంటే వారి విగ్రహాల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. ఇందుకు ప్రధాన కూడిలో స్థలం కేటాయించాలని బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎంఎస్ షబ్బీర్ తహశీల్దాను కోరారు. ఇదే సందర్భంలో సత్యసాయి జిల్లాను మార్పు చేస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయని, జిల్లా కేంద్రం తరలింపును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంగా పుట్టపర్తి అందరికి అనుకూలంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కిష్టమూర్తి, రసూల్ సాబ్, దాదాపీర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ చలం

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

స్థానిక సచివాలయంలో నాబార్డు మరియు ఆప్కాబ్ సంయుక్తంగా ఏడిసిసి బ్యాంకు ఖాతాదారులకు బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకు మేనేజర్ వెంకటాచలం అవగాహన కలిగించారు. బ్యాంకులో అత్యల్ప వడ్డీతో పంట రుణాలు, బంగారు రుణాలు అందించి రైతులకు బాసటగా నిలుస్తున్నామన్నారు. మహిళా సంఘ సభ్యులకు రుణాలు విరివిగా ఇస్తూ వారి ఆర్థిక ప్రగతికి సోపానాలు వేస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో బ్యాంకు అకౌంటు ఓపెనింగ్, ఆధార్ అనుసంధానం, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజనా, సైబర్ సెక్యూటి, కైవైసి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓడిసి, అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షులు మహుబూబ్ బాష, శివారెడ్డి, సూపర్ వైజర్ బ్రహ్మాచారి, సిఈఓ రామ్మోహన్, అమడగూరు పిఏసిఎస్ సిబ్బంది నాగవేణి, సీసీ వేణుగోపాల్, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వీరాంజినేయులు ఆధ్వర్యంలో బుధవారం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వీరాంజి మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్రమోది తల్లిని దూషించడాన్ని ఆయన ఖండించారు. రాహుల్ గాంధీ వ్యాఖలు మహిళలను అగౌరవపరచేలా ఉన్నాయన్నారు. ఇందుకు రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిక్రిష్ణ, రంగారెడ్డి, రమణయ్య, క్రిష్టప్ప, నాగప్ప, రాజశేఖర్, వెంకటలక్ష్మి, వెంకటేష్, లావణ్య, కొండప్ప, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న శాంతి ర్యాలీ

**కదిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మిలాదున్ నబి పండుగను పురస్కరించుకుని ఈ నెల 5న శుక్రవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి మక్బుల్ అలీఖాన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సృష్టి కర్త అయిన అల్లాహ్ లోక కళ్యాణం కొరకు కరుణామయుడైన మహా ప్రవక్త మహ్మద్ సల్లెల్లాహు అలైవ వసల్లాం వారిని భూమిపైకి పంపడం జరిగిందన్నారు. శాంతి ర్యాలీ మిలాదున్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు అమినియం మసీదు, నానా దర్గా నుంచి బయల్దేరి ఇక్బాల్‌రోడ్డు, మెయిన్‌రోడ్డు, బైపాస్ రోడ్డు మీదుగా అమినియా మసీదు చేరుకుని ముగుస్తుందన్నారు. ర్యాలీ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, కావున ప్రజలందరూ శాంతిర్యాలీ, రక్తదాన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిలాదున్ కమిటీ వారు కోరారు.

06ATP27_06ATP27.qxd 03-09-2025 PM 10:42 Page 1



# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-2013 భూ సేకరణ చట్టం అమలుచేసి రైతులకు న్యాయం చేయాలి**

**-రైతు, వ్యవసాయ, కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు

పామిడి మండలంలో ఏర్పాటు చేయంబోతున్న సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి జరుగున్న భూసేకరణను పరిశీలించేందుకు వెళ్లిన ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిను పరుష పదజాలంతో దూషించి అరగంటలో ఇక్కడి నుండి వెళ్లకపోతే తరిమి తరిమి కొట్టి చంపుతామని బెదిరించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెంటనే క్షమాపణ చెప్పాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎన్.మధసూదన్, కౌలురైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరులతో సమావేశంలో వారు మాట్లాడారు. బెదిరింపుల విషయమై గుత్తిలో రైతు సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అక్కడికి తన పార్టీ నాయకులు కొందరిని పంపి మరొకమారు బెదిరింపులకు దిగారన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని బేతాపల్లిలో సోలార్ ప్రాజెక్టుకు పెద్దఎత్తున భూసేకరణ జరుగుతోందని ఉపాధి కల్పన పేరుతో కంపెనీ యాజమాన్యంతో ఎమ్మెల్యే కుమ్మక్కై కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదనకై తన అనుచరులతో రైతులను మభ్యపెట్టి రైతుల అంగీకారం లేకున్నా బెదిరింపులకుదిగి భూములు ఇచ్చేందుకు సిద్దమయ్యేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం తెలియడంతో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి స్థానిక నాయకులు బేతాపల్లిలో పర్యటించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన అనుచరులు, నాయకులను పంపి ఫోన్లో మాట్లాడి అరగంటలో ఇక్కడి నుండి వెళ్లకపోతే తంతామని హెచ్చరించారన్నారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రయత్నించాలిగాని ఇలా బెదిరింపులకు దిగడం సరైంది కాదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని బలవంతంగా భూ సేకరణ చేయవద్దని, భూమిని లీజు విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ విధానం రైతులకు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడేలా ఉంది కాబట్టే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారంలోకి రాకముందు కూటమి పెద్దలు రాష్ట్రాన్ని అగ్రికల్చర్ హబ్‌గా మారుస్తామని చెప్పి ఇప్పుడు గ్రీన్ ఎనర్జీగా మార్చడంవల్ల సారవంతమైన వ్యవసాయ భూములు భవిష్యత్తులో ఎటువంటి పంటలు పండకుండా చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలవల్ల రాయలసీమ రతనాలసీమగా మారడం అటుంచితే రాళ్ళసీమగా మారుతుందని పాలకులు రైతుల అభిప్రాయాన్ని గౌరవించాలన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం ఉపాధ్యక్షులు మురళీ,నాయకులు వీరాంజినేయులు, రామాంజినేయులు, శీనప్ప, సిద్దప్ప, రామాంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని పెట్టుకొని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్**

**- రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలల సందర్శన**

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త





విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణనాయక్

లక్ష్యాన్ని పెట్టుకొని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా వృత్తి విద్యాధికారి (డీవీఈవో) వెంకటరమణ నాయక్ అన్నారు. బుధవారం



హాజరైన విద్యార్థులు

మధ్యాన్నం ఆయన ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, బాలికల జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్బంగా రెండు కళాశాలల విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారికి వివిధ అంశాలను తెలియజేశారు. డీవీఈవో వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న క్వార్టర్లీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పట్టుదలతో చదివి పుట్టిన ఊరికి, చదువుకున్న కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులు, నగదు ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ

మండల పరిధిలోని తొనసనపల్లి, కరిదాసనపల్లి పాఠశాలలను ఎంఈఓ కృష్ణమూర్తి రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలని విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు మంచివిద్యాబుద్దులు నేర్పించాలనిఉపాధ్యాయురాలికి సూచించారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను కేటాయించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ పేద విద్యార్థుల కోసం, రైతుల కోసం, రోగుల కోసం ఎంతో సేవ చేసిందని, అలాంటి దికేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని ఆర్డిటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో అమలు అయ్యేలా చూడాలని అగళి, నర్సాంబూది, ఆర్‌జి పల్లి, ఇరిగేపల్లి, పంచాయితీలలోగల ఆర్డిటి వారు ర్యాలీగా వెళ్ళి సచివాలయాలకు, సర్పంచులకు వినతిపత్రాలు అందజేశారు. కేంద్ర హోం శాఖ అధికారులు మంత్రికి సిఫార్సు చేస్తూ పంచాయితీల తరుపున అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మంజు ప్రొఫైల్స్ షాపును ప్రారంభించిన నాయకులు

అమరాపురం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



పూజలో పాల్గొన్న నాయకుల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో జూనియర్ కళాశాల మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదురుగా మంజు ప్రొఫైల్స్ విపివిసి షాపును బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నట్లు ప్రొప్రైటర్ నవుణెఅక్కి మంజునాథ్ తెలిపారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ కూడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు యుపివిసి మరియు అల్యూమినియం కిటికీల ఏర్పాటుకు సోదర ప్రాంతాలకు ఈ ప్రాంతం నుండి వెళ్లేవారు ప్రజల అవసరాలను గుర్తించి షాప్‌ను ప్రారంభించినట్లు మండలప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో జాలిబావి ఈరన్న, టిడిపి నాయకుడు గౌడనకుంట డీలర్ నాగరాజు, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన బ్రహ్మ కమలం

బత్తలపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఏడాదిలో ఒకసారి పూసే బ్రహ్మ కమలం మంగళవారం రాత్రి విరబూసింది. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న మదనాపు రామాంజనేయులు, మదనాపు లక్ష్మీనరసమ్మ దంపతుల ఇంట్లో ఈ పుష్పం వికసించింది. చెట్టును నాటి సంవత్సరం అవుతోందని, ఇదే తొలి పుష్పమని వివరించారు. అద్భుతమైన వాసనతో ఉండే బ్రహ్మ కమలం అర్ధరాత్రి సమయంలో వికసించినట్లు తెలిపారు. తెల్లవారుజామునకే వాడిపోయినట్లు తెలిపారు. పుష్పం వికసించగానే చెట్టు వద్ద పుష్పంకు పసుపు, కుంకుమతో నారికేళాలను సమర్పించి పూజలు నిర్వహించారు. సమాచారం అందుకున్న కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుష్పంను తిలకించి, మొక్కుకున్నారు. బ్రహ్మ కమలం విశిష్టత ఏమిటంటే ఇది హిమాలయాలలో కనిపించే ఒక అరుదైన పవిత్రమైన పుష్పం. దీనిని స్వచ్ఛత, జ్ఞానోదయానికి చిహ్నంగా భావిస్తారు. ఇంట్లో బ్రహ్మ కమలం పూస్తే అది చాలా సంతోషకరమైన, ఆదృష్ట సంకేతంగా భావిస్తారు. ఈ పుష్పం అరుదుగా పూస్తుంది.

# వైభవంగా చోళమాంబ దేవి హారతి ఉత్సవాలు

అమరాపురం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



గ్రామ దేవత చోళమాంబ దేవి దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు భాద్రపద మాసం గ్రామదేవత చోళమాంబ దేవికి హారతీఉత్సవాలను ఐదు గ్రామాల నుండి భక్తులు మొక్కుబడిగా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ దేవత ఉత్సవ మూర్తిని దీన్నే గుడి వద్దకు దేవాలయ యజమానులు టీచర్ మాదేరు యంజారప్ప, విశ్వనాథ్, త్వకకారు వీరక్యాతప్ప, మూలమనే మంజునాథ్ తదితరులు ఊరేగింపుగా ఉరుముల వాయిద్యాలతో తీసుకెళ్లారు. వీరి ఆధ్వర్యంలో ప్రశాంతంగా విశేష పూజలతో పాటు హారతి ఉత్సవాలు నిర్వహించారు. దిన్నేగుడి వద్ద అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీనివాస్‌లు విశేష పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మంగళవారం అమరాపురం, పులికుంట,వీరాపురం, నాగోనపల్లి దేవగానపల్లి మద్దనకుంట హాలుకూరు ఉదుగూరు నిద్ర గట్ట తదితర అనేక గ్రామాల్లో మారెమ్మ దేవత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# లక్ష్మీనారాయణను సన్మానించిన బీజేపీ నాయకులు

మడకశిర సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:



లక్ష్మీనారాయణ సన్మానిస్తున్న బిజెపి నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం విజయవాడలోని బీసీ భవన్ నందు బీజేపీ నాయకులు శాలువాలు కప్పి పూలహారాలువేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎన్ ఆర్ హనుమంతప్ప కొత్త తిరుపతి దేవాలయ ధర్మకర్త గోవిందరాజులు అమరాపురం చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు కి ఘనంగా జన్మదిన వేడుకలు



బికె జన్మదిన వేడుకలు దృశ్యం

సోమందేపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అక్కమ్మ గారు కొండపై ,భగీరథ కళ్యాణ మండపం ఆవరణంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు, సీనియర్ నాయకుడు బి కే పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, బుధవారం ఉప్పర , సగర కులస్తుల నూతన కళ్యాణ మండపంలో ఈ వేడుకలు మండల ఉప్పర కుల సంఘ అధ్యక్షుడు రామచంద్ర, ఉపాధ్యక్షుడు బోర్వెల్ గోపాల్ ఆధ్వర్యంలో బీకే పార్థసారథి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్శిబ్బ నరసింహులు, సుబ్బరత్నమ్మ హాజరై, పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు నడుమ,ఉప్పర కులస్తుల కలసి కేక్ కట్ చేసి ఎంపీ బీకే పార్థసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది, ఉన్నత స్థానానికి బి కే పార్థసారథి వెళ్లాలని, ఆ కుటుంబం నిండు నూరేళ్లు ఆనందంగా సుఖశాంతులతో ఉండాలంటూ ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పందిపర్తి భాను, టీడీ బాబా,అశ్వత్తా, గోపాల్ యాదవ్ నాగమణి, గాయత్రి, మైలార్ యాదవ్ , లక్ష్మన్న, కుమార్, జెసిబి మారుతి,ఈశ్వరప్ప, శ్రీనివాసరెడ్డి, ఓబులేష్ యాదవ్ , శేఖర్, నరసింహప్ప, మేస్త్రి అక్రమ్ భాష, ఉప్పర సగర కుల బాంధవులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు, ఉప్పర సంఘం అధ్యక్షులు రామచంద్ర, ఉపాధ్యక్షుడు బోర్వెల్ గోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

# ఘనంగా కుంచటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మెన్ గా లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం

మడకశిర సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

కుంచిటిగ ఒక్క లిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్‌గా విజయవాడ బీసీ భవనం నందు బుధవారం లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు తీసుకొన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకులు లోకేష్ బాబు గుర్తించి పదవులు కేటాయిస్తారని , పదవులు తీసుకొన్నవారు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, యువ నాయకులు నారా లోకేష్ బాబు కి, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతగా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పార్టీకి కార్యకర్తలకు నాయకులకు మరింత చేరువై పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు,ఎంపిపిలు,సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు,కూటమి నాయకులు కుంచిటిగ వక్కలిగ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మహిళా సంక్షే మం, సాధికారత విభాగం ఆధ్వర్యంలో సంకల్ప్ 10 రోజుల అవగాహన శిబిరం లో భాగంగా, బుధవారం పుట్టపర్తి సీడీపీఓ కార్యాల యంలో ప్రత్యేక అవగాహన సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీసత్యసాయిజిల్లా మహిళా సంక్షేమం, సాధికారత డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు జరిగింది.ఈ కార్యక్రమానికి పుట్టపర్తి సీడీపీఓ జయంతి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అంగన్ వాడి కార్యకర్తలకు"బేటీ బచావో బేటీ పడావ్తో పథకంతో పాటు పలు ముఖ్య మైన చట్టాలు, సేవలపై అవగాహన కల్పించారు. పిసిపిఎన్‌డిటి చట్టం,లింగ పరీక్షలను అరికట్టడం కోసం రూపొందించిన చట్టం.ఒన్ స్టాప్ సెంటర్ (ఓఎస్‌సి) సేవలు ,మహిళలపై హింసకు గురైనవారికి సమగ్ర సహాయం. మహిళా సంరక్షణ చట్టాలు గృహ హింస నిరోధక చట్టం 2005 మొదలైన వి.డిఎంహెచ్ఓ కార్యాలయంనుండి డివిసెల్ కౌన్సిలర్ ఉమాదేవి, రామలక్ష్మీ హాజరై గృహహింస నిరోధక చట్టం మరియు ఓఎస్‌సి సేవలపై వివరించారు. ఒన్‌స్టాప్‌సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ అమ్మాయి బిడ్డనురక్షించడం, అమ్మాయిలవిద్యను ప్రోత్సహించడం, మహిళా,శిశు హక్కులను కాపాడే చట్టాలను కఠినంగా అమలు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడానికి అంగన్‌వాడి కార్యకర్తలకు పూర్తి సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమం "బేటీ బచావో బేటీ పడావ్తో మిషన్ కింద మహిళా సాధికారత, బాలల రక్షణ, లింగ సమానత్వం బలోపేతం చేయడంలో భాగంగా నిర్వహించబడిందన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీలో చెత్త వాహనాలు మూలన

**- పలుచోట్ల వెలగని వీధిలైట్లుజిల్లా అధికారులు తక్షణం స్పందించాలని సిఐటియు డిమాండ్**



నిరుపయోగంగా పడి ఉన్న చెత్త సేకరణ వాహనాలు



సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము)సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీలో చెత్త సేకరణ వాహనాలు నిరుపయోగంగా మూలనపడి ఉండటం, పలువార్డులలో వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం పట్ల సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్.వెంకటేష్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం పట్టణానికి రెండుకాంపాక్ట్ వాహనాలు, పలుఎలక్ట్రిక్ చెత్తసేకరణ వాహనాలు మంజూరు చేసినప్పటికీ మున్సిపల్‌అధికారులు వాటిని సరిగా వినియోగంలోకి తేవలేదని ఆయన ఆరోపించారు.ఈ వాహనాలు ఇప్పటికీ మూలన పడివుండటమేకాకుండా, పట్టణంచెత్తతో ముసురుకు పోతున్నదని వ్యాఖ్యానించారు.అలాగే, పలు వార్డులలో వీధిలైట్లు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారని, చోరీలు, దోపిడీలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు ప్రతివార్డులోనూ వీధిలైట్లు ఏర్పాటు చేసి, చెత్తవాహనాలను మరమ్మతులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సత్యసాయి నూరవజయంతి సమీపిస్తుండగా అధికారులునిమ్మకునీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, తక్షణ చర్యలు తీసుకోకపోతే సిఐటియుఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనచేపడతాంఅని హెచ్చరించారు.

# సహకార సంఘం అధ్యక్షున్ని సన్మానించిన జనసేన నాయకులు

బుక్కపట్నం, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని కేసాపురం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా గుత్తి బాబయ్య బుధవారం ప్రమాణస్వీకారం చేయడంతో బుక్కపట్నం మండలానికి చెందిన పలువురు జనసేన నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, ఈ క్రమంలో జనసేన పార్టీకి కేటాయించిన మేరకు అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయించడం జరిగిందన్నారు. జనసేన టిడిపి బిజెపిలు కలిసికట్టుగా ఉంటే మరిన్ని పదవులు దక్కే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన వారిలో సింగల్ బెడ్ అధ్యక్షులు సింగంశెట్టి చెన్న కృష్ణ, బుక్కపట్నం పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, గణేష్, సంకు నాగభూషణ, టైలర్ శివ, శెట్టిపల్లి సత్తి, రాయల్ రమణ, అనిల్, సునీల్, మగ్గం చంద్ర, లక్ష్మీనారాయణ, ఎం కె నాగరాజు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కార్యకర్త కృష్ణప్పకు నివాళులర్పించిన మంత్రి సవిత.

**మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం**

రొద్దం. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కృష్ణప్ప మృతి చెందడం చాలా బాధాకరం సీనియర్ కార్యకర్త కృష్ణప్ప మృతి పార్టీకి తీరని లోటు ఆ కుటుంబానికి ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడకుండా ఎప్పుడు ఏ అవసరం ఉన్నా నేనున్నానంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆర్థిక సాయం అందజేసింది ఈ కార్యక్రమంలో నరహరి చిన్నపయ్య మాధవ నాయుడు వెంకటరామిరెడ్డి వీరాంజనేయులు హరీష్ వేణుగోపాల్ ఇమామ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్యుల మహాగణపతి యజ్ఞానికి కర్ణాటక పీఠాధిపతి హాజరు

**ఘన స్వాగతం పలికిన గోరంట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు**

గోరంట్ల సెప్టెంబర్ 03 ప్రభాతవార్త



పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న ఆర్య వైశ్యులు.

పట్టణంలోని వాసవి మహాల్ లో జరుగుతున్న గణపతి నవరాత్రుల మహాగణపతి మహా యజ్ఞం వేడుకలకు కర్ణాటక రాష్ట్రంలోని ఆగరం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చిదానంద గిరి స్వామి ముఖ్యఅతిథిగా హాజరైన నేపథ్యంలో బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్త ఆధ్వర్యంలో పీఠాధిపతికి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని వినాయక గుడి వద్ద ప్రత్యేక పూజలు అనంతరం ఆర్యవైశ్య సంఘం పెద్దలు అక్కడ నుంచి కనిక పరమేశ్వరి ఆలయం వద్ద వరకు పట్టణ వీధుల్లో భాజా భజంత్రీలతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, జనార్దన్ గుప్త, సుకుమార్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, ఎన్ వి నాగరాజు, బుక్ స్టాల్ ప్రసాద్, వెంకటేశు, జి ఎల్ నాగరాజు, కొండాపురం రాధాకృష్ణ, మణికంఠ, తిరుపాల్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రజా నాయకుడి జన్మదిన వేడుకలు

సోమందేపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న అభిమానుల దృశ్యం

శశిభూషణ్ పటేల్ ఎంపీ బికె పార్థసారథి అల్లుడు సమక్షంలో అంగరంగ వైభవంగా సంబరాలు జరిగాయి నియోజకవర్గం లోని పట్టణం మడకశిర రోడ్డు నందు గల పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పార్థన్న జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి పండుగ జరుపుకున్న మిఠాయిలు తినిపించుకొని ఎంపీ బీకే పార్థసారథి హాయ్ ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో అత్యున్నతమైన పదవులను అవరోదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ జన్మదిన వేడుకలను అభిమానులు తెలియజేశారు ప్రభుత్వ వైద్యశాలలో ఆయన జన్మదిన సందర్భంగా రోగులకు పాలు బ్రెడ్లను అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శశి భూషణ్ పటేల్ తో పాటు రవి, గోపాల్ యాదవ్, బోర్ గోపాల్,జెసిబి మారుతి, మైలార్ యాదవ్, గోవిందు, భాను, అంజినప్ప, రామచంద్ర,అశ్వర్థ, నాగమణి, గాయత్రి, కార్యకర్తలు బి.కె అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# ఎన్ఎంఎంఎస్ (NMMS)పరీక్ష కొరకు దరఖాస్తులు ఆహ్వానం.

**డిసెంబర్ 7న ఎన్ఎంఎంఎస్ పరీక్ష నేటి నుంచి దరఖాస్తులు ప్రారంభమై 30 వరకు గడువు.**

కొత్తచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.

డిసెంబర్ 7వ తేదీ2 0 25 సంవత్సరం లో జరగనున్న నేషనల్ మీన్స్ కం స్కాలర్షిప్ పరీక్ష ( ఎన్ఎంఎంఎస్) కొరకు ప్రభుత్వ కార్యాలయ వెబ్సైట్ నందు www.bse.ap. ఆన్లైన్‌లో అర్హులైనఅభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిఇఓ జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు నేటి( 4 తేదీ గురువారం )నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు ఈనెల 30వ తేదీ వరకు గడువు కేటాయించడం జరిగింది దరఖాస్తుదారుడు ఆధార్ లో ఉన్న విధంగా ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న తెదేపా నాయకులు

గుడిబండ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన జక్కేపల్లి లక్ష్మీనా రాయణ బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా విజయవాడలోని బీసీ భవన్ లో తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జి బాలేపల్లి రాజు, మాజీ ఎంపిటిసి ప్రకాష్, మైనార్టీ నాయకులు షబ్బీర్ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణప్ప, బైరేపల్లిరంగనాథ్, వెంకటరమణ, చిగతుర్పిమంజునాథ్, జగదీష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో స్థానం కల్పించినందుకు రుణపడి ఉంటా

**- మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపిన...హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్**

గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మంత్రికి కృతజ్ఞతలు తెలియచేస్తున్న సోమశేఖర్

రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డైరెక్టర్‌గా నియమితులైన గోరంట్ల మండల సోమశేఖర్ బుధవారం పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మను కలిసి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞ తలుతెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, నిమ్మల విద్యాధరణి, పులేరు నరేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌తిరుపాల్,నాగేనాయక్,జయరాం,గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, కమలాకర్ రాయల్, బొబ్బిలిరాము, ప్రకాష్,నరసింహ, కక్కలరఘునాథ్‌రెడ్డి, కమ్మవారి పల్లి వెంకటేష్, వార్డ్ మెంబర్ లక్ష్మి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ నుండి టీడీపీలో చేరిన 10 కుటుంబాలు

-కండువాలుకప్పి ఆహ్వానించిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు



**టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో పార్టీలో చేరిన పాలికి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీకు చెందిన కుటుంబాలు**

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాలికి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీకు చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోగల తన స్వగృహంలో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు వారికి పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేరుశెనగలో తిక్క ఆకుమచ్చ తెగులు నివారణ చర్యలు చేపట్టండి

-మోపిడి 'పొలం పిలుస్తోందిశ' కార్యక్రమంలో ఏవో బి.రామకృష్ణుడు

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మోపిడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

వేరుశెనగ పంటలో తిక్క ఆకుమచ్చ తెగులు నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించి రైతుల సందేహాలను నివృతి చేశారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ 75 రోజుల వయసుగల వేరుశెనగ పంటకు తిక్క ఆకుమచ్చ తెగులు సోకిందని రైతులు కార్బనిజం ప్లస్ మాంకోజెబ్ కాంబినేషన్‌గల మందును రెండు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వరి పైరుకు ఆశించే తెగుళ్ళు, అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం, ఇతరత్రా రాయితీ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు.

# దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం మీనుగ వెన్నెల

-సన్మాన కార్యక్రమంలో టీడీపీ ఎస్సీసెల్ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



**విద్యార్థిని మీనుగ వెన్నెలను సన్మానించిన టీడీపీ ఎస్సీసెల్ నాయకులు**

మీనుగ వెన్నెల దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ నాయకులు అన్నారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడైన ఎం.రాజు కుమార్తె మీనుగ వెన్నెల నీట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 5,115 ర్యాంకు సాధించి ఉచిత ఎంబీబీఎస్ సీటును సాధించడంపై స్థానిక అంబేడ్కర్ నగర్‌లోని విద్యార్థిని నివాసగృహంలో ఆమెకు షాలువాకప్పి సన్మానించి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనుగ వెన్నెల ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆమె వైద్య వృత్తిని చేపట్టి బడుగు, బలహీనవర్గాలు, నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీసెల్ కార్యదర్శి ఎం.వరప్రసాద్, వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు, నాయకులు మీనుగ ఓబులేసు, మీనుగ పెద్దన్న, తొండ్లం ఈరన్న, మస్తాన్, సాకే మల్లికార్జున, మీనుగ సుంకన్న, చిన్నమాదుల రామకృష్ణ, మీనుగ రవివర్మ, చాకలి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

-సెపక్ తక్రా కోర్టు ప్రారంభోత్సవంలో సీఐ బి.మహానంది

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



**నింబగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సెపక్ తక్రా కోర్టును రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది**

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు మీ సొంతమవుతుందని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది అన్నారు. మండల పరిధిలోని నింబగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సెపక్‌తక్రా కోర్టును బుధవారం ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ బి.మహానంది మాట్లాడుతూ సెపక్ తక్రా ఇటీవలి కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన క్రీడని ఇందులో పట్టు సాధిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగవచ్చని ఉరవకొండ మండలానికి చెందిన అనేక మంది విద్యార్థులు ఇప్పటికే రాణిస్తున్నారన్నారు. విజ్ఞానం కోసం చదువు కోవడం ఎంత ముఖ్యమో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా అంతే అవసరం అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం మునీంద్ర, పీడీ మంజునాథ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బూదగవి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె.విజయభాస్కర్‌రెడ్డికు ఘన సన్మానం

- ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ప్రధానోపాధ్యాయుడు కె.విజయభాస్కర్‌రెడ్డిను సన్మానించిన దృశ్యం

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.విజయభాస్కర్‌రెడ్డిను తోటి ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. కె.విజయభాస్కర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఉదయం ఆయన్ను షాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు.నాగరాజు, ఆర్.విజయకుమార్, ఎ.గోపాలకృష్ణ, పి.ఎం.నసీర్ హుస్సేన్, కె.లలిత, ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎస్.కె.మహజబీన్, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యుడు పార్థని జన్మదిన వేడుకల్లో గోరంట్ల తెలుగు తమ్ముళ్లు

- గోరంట్లలో ఘనంగా హిందూపురం ఎంపి పార్థసారథి జన్మదిన వేడుకలు - వేడుకల్లో టిడిపి నేత అశ్వర్థరెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, డాన్స్ బాలాజీ

గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు**

తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి జన్మదినాన్ని పురస్కరించుకుని పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో బుధవారం పెద్దఎత్తున ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు బోర్‌వెల్ అశ్వర్థరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, నీలకంఠారెడ్డి, డాన్స్ బాలాజీ, నరేంద్రరాయల్ తదితరుల ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజలు, కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టారు. మండల కేంద్రంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వినాయకుని ఆలయంలో పార్థసారథి పేరిట ప్రత్యేక పూజలు, అనంతరం చౌడేశ్వరి ఆలయం వద్ద ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కట్ చేసి పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. అలాగే అక్కడ పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టి తమ నాయకుని పైన వున్న అభిమానాన్ని సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రధాన రహదారుల్లో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నా రాయల్, కార్తీక్, సింగిరెడ్డిపల్లి ప్రభాకర, నరశురాం, పులేరు మఠం శ్రీనివాసులు, బిగ్‌బాస్ రామాంజనేయులు, ఈడిగ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, గాజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి పార్థసారథి జన్మదిన వేడుకలు

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న నాయకులు

హిందూపురం ఎంపి పార్థసారథి జన్మదిన వేడుకలను అగళి మండలంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ.. ఎంపి పార్థసారథి నిరంతరం ప్రజల కోసం పాటు పడతారని, జడ్పి ఛైర్మన్‌గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, నాయకులు జయరామ్, రామచంద్రారెడ్డి, రవికుమార్, రమేష్, కరియన్న, శివన్న, బాలరాజు, సిద్దప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ కలిశ స్థాపన

- ధ్వజస్తంభం ప్రారంభించిన హనుమంతు స్వామిజీ
- పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తాం - హనుమంత స్వామిజీ

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ధ్వజ స్తంభాన్ని ప్రారంభిస్తున్న హనుమంతు స్వామిజీ



కలిశాలను తీసుకెళ్తున్న మహిళలు

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో వెలిసిన పురాతన ఆంజినేయస్వామి దేవస్థానం ధ్వజస్తంభం, కలిశ స్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. కర్ణాటక రాష్ట్రం ఎలేరాంపురం మటానికి చెందిన హనుమంత స్వామీజీచే ఆంజినేయ స్వామిజీ ధ్వజ స్తంభం, కలిశాన్ని స్థాపించారు. గత రెండు రోజులుగా ఈ కార్యక్రమాలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గంగ పూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, దేవనాంది, పంచగవ్యం, నవగ్రహ ఆరాధన, గణపతి హోమం, నవగ్రహ హోమం, వాస్తు హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. దీక్షాహోమం, యోగేశ ఆరాధన, మూర్తి హోమం, కలిశ హోమం తదితర కార్యక్రమాలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా కలిశాలను ఆంజినేయ స్వామి దేవాలయం చుట్టూ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంత స్వామీజీ మాట్లాడుతూ.. ఇలాంటి దేవతా కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తే గ్రామానికే కాక రాష్ట్రానికి, దేశానికి మంచి జరుగుతుందని, శాంతి నెలకొంటుందని, పంటలు, వర్షాలు బాగా కురుస్తాయని వారు తెలలిపారు. పేద విద్యార్థులు ఉంటే ఎలయెరాంపురం మఠంలో ఉచిత విద్యాభ్యాసం చేయిస్తామని స్వామి ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు హాజరవ్వడం పట్ల స్వామీజీ హర్షం వ్యక్తం చేశారు.

# ఆటస్థలం కూడా లేదు ముళ్ళ చెట్ల కింద ఆడుకోవాల్సిందే విద్యార్థులు

శెట్టూరు సెప్టెంబర్.03. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జ్ఞాన వికాస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కనీస నియమాలు పాటించకుండా పాఠశాల నిర్వహణ చేపడుతున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించకుండా కంప చెట్ల మధ్య చదువులు కొనసాగిస్తుండడంతో విద్యార్థుల ఏ వైపు నుండి ఏ ప్రమాదం వస్తుందో అని ఎదురు చూడటం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో విద్యార్థి విద్యార్థినీలు దీంతో చిన్నారుల భద్రతకు ముప్పు వాటిల్ల అవకాశము ఉందని వారు వాపోతున్నారు. విద్యార్థుల నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలు కనీసం ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో పాఠశాల యాజమాన్యం తీరుపై మండిపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న కూడా సంబంధించిన శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ఇకమీదనైనా పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొడుకుల చేతిలో...గాయపడ్డ తండ్రి మృతి..?

- కొడుకుల చేతిలో గాయపడి...కదిరి ఆసుపత్రిలో రంగయ్య మృతి.?
- విఆర్‌ఓ ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



గోరంట్ల పోలీస్‌స్టేషన్ (ఫైల్‌ఫోటో)

కుటుంబసభ్యుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి కదిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం వడ్డే రంగయ్య (62) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీ ఉగ్రారంపల్లి గ్రామానికి చెందిన వడ్డే రంగయ్య మద్యానికి బానిసై తరచూ తన భార్యతో గొడవపడేవాడని ఇందులో భాగంగా ఈ నెల 1వతేదీ భార్యతో గొడవ పడితే అదే గ్రామంలో నివాసం వుండే తమ కుమారులైన సోమశేఖర్, చంద్రశేఖర్‌లు తండ్రిని మందలించేందుకు వెళ్లిన సందర్భంలో ఘర్షణకు దారి తీసి తండ్రిని కొట్టడంతో గాయపడినట్లు సమాచారం. అయితే గాయపడిన రంగయ్య 2వతేదీ ఒడిసి మండలంలో నివాసం వుండే తన కుమార్తెకు జరిగిన సంఘటన చెప్పి నన్ను తీసుకెళ్లాలని చెప్పడంతో ఆమె వచ్చి వారి గ్రామానికి తీసుకెళ్లారని అంతలోనే రంగయ్య ఆరోగ్యం దెబ్బతినడంతో చికిత్స నిమిత్తం అక్కడి నుండి కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారని అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న గోరంట్ల పోలీసులు మృతదేహానికి కదిరి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేయించారు. వానవోలు విఆర్‌ఓ లక్ష్మీనరసమ్మ ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసుల దర్యాప్తులో వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ఖాతాదారులకు అవగాహన

లేపాక్షి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఆర్‌బిఐ జనరల్ మేనేజర్

మండల కేంద్రమైన లేపాక్షిలోని అన్నదాన భవనంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మహన ఖాతాదారులకు అవగాహన కల్పించారు. లేపాక్షి యూనియన్ బ్యాంక్ మేనేజర్ జనార్థన అధ్యక్షతన సురక్ష యోజన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ జిఎం రాజేష్‌కుమార్ మహన




చెక్కును అందచేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తెరచిన వారు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ప్రతి పదేళ్లకు ఒకసారి ఈకెవైసి చేయించుకున్న వారికి మాత్రమే జన సురక్ష యోజన పథకాలు అమలవుతాయన్నారు. పిఎం సురక్ష యోజనకు ఏడాదికి 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా జీవనజ్యోతి బీమా యోజన కింద 436 రూపాయలు ఏడాదికి చెల్లిస్తే వారి కుటుంబ సభ్యులకు బీమా వర్తిస్తుందన్నారు. లేపాక్షికి చెందిన ప్రతిభ జీవనజ్యోతి బీమా యోజనకు ప్రీమియం చెల్లించడంతోనే బుధవారం ఆమె భర్త చనిపోవడంతో 2 లక్షల రూపాయల బీమా నగదును అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బ్యాంకు ఖాతాలపై ప్రజలు చక్కటి అవగాహన కలిగి వుండాలన్నారు. యూనియన్ బ్యాంక్ జెడ్‌ఎమ్ శ్రీనివాస్‌కుమార్ పత్రి మాట్లాడుతూ నేడు ఖాతాదారులు ఫేక్ మెసేజ్‌లపై అవగాహన కలిగి వుండాలని సూచించారు. ప్రధానంగా బ్యాంకుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్లకు ఎలాంటి మెసేజ్‌లు వచ్చినా స్పందించరాదని సూచించారు. ఏపికే పేరుతో వచ్చే ఏ మెసేజ్‌కి స్పందించవద్దని ఖాతాదారులకు తెలిపారు. బ్యాంకు నుండి మీకు ఎలాంటి ఫోన్లు రావని అయితే కొందరు మీ ఖాతాలోని డబ్బును కాజేసేందుకు తాము బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని వివరాలు చెప్పాలని సూచించినా తెలుపవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ రీజినల్ హెడ్ జితేంద్రకుమార్ మిశ్రా, రమణకుమార్, రఘునందన్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు. చోళసముద్రంలో :

లేపాక్షి మండలం చోళసముద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్‌బాబు అధ్యక్షతన జన సురక్ష యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మహన, ఏపిజిబి ఎల్‌డిఎం సత్యసాయి జిల్లా రమణకుమార్, కదిరి రీజినల్ మేనేజర్ రమేష్, ఎస్ఎంఎఫ్ఐ శ్రీనివాస్ రాజమహేంతి, ఎస్ఎంఎస్ఎస్ఆర్ కె.సురేంద్రనాథ్‌రెడ్డి, ఆర్‌బిఐ ఎల్‌డిఓ రోహిత్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా కారుణ్య నియామకాలు చేపట్టాలి



**అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందచేస్తున్న కార్మిక సంఘాల నాయకులు**

గుంతకల్లు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మృతి చెందిన, పదవీ విరమణ పొందిన ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఎలాంటి షరతులు లేకుండా కారుణ్య నియామకాల కింద పనులు కల్పించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు వీరభద్రస్వామి, నరసయ్య, జగదీష్‌లు మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం విధుల్లోకి తీసుకున్న కాంట్రాక్ట్ కార్మికులు కేవలం 600 రూపాయలకే చాలీ చాలని వేతనాలతో పనులు చేశారన్నారు. 2022లో పదవీ విరమణ పొందిన ఆప్కాస్ కార్మికుల కుటుంబసభ్యులకు అప్పటి కమీషనర్ మల్లికార్జున ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అయితే శాశ్వత పదవీ విరమణ పొందిన శాశ్వత పారిశుద్ధ్య కార్మికుల కుటుంబసభ్యులకు గత నాలుగేళ్ల నుండి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించలేదన్నారు. జిల్లాలోని మిగతా మున్సిపాలిటీల్లో ఎలాంటి షరతులు లేకుండా కార్మికులను విధుల్లోకి తీసుకుంటున్నారన్నారు. అయితే ఇక్కడి కమీషనర్ మాత్రం లేనిపోని షరతులు విధిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# పంచాయతీ భవనం మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్

గుడిబండ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



సర్పంచ్ కరుణాకర్ గౌడ్

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి నూతన భవనాన్ని మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి సహకరించిన ఎంఎల్ఎ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అలాగే నూతన పంచాయతీ కార్యాలయానికి భవనాన్ని మంజూరు చేయడం మా గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, ప్రజల అవసరాలను తీర్చేలా, గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు ఈ పంచాయతీ భవనం దోహదపడుతుందని, ఇది గ్రామస్తులంతా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అంశమని ఆయన అన్నారు.

# మంత్రి సవితను సన్మానించిన సింగిల్ విండో ప్రెసిడెంట్ వీరాంజనేయులు.

రొద్దం, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రొద్దంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింగల్ విండో అధ్యక్షుడు నీరుగంటి వీరాంజనేయులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితను ఘనంగా సన్మానించడం జరిగింది. తెలుగుదేశం నాయకులు మండల కేంద్రంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంపై మంత్రి సవిత సంతోషం వ్యక్తం చేసింది ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో పలు విషయాలపై చర్చించి నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించాలని హితువు పలికింది ఈ కార్యక్రమంలో నరహరి చిన్నపయ్య మాధవ నాయుడు టైలర్ ఆంజనేయులు నరసింహులు అశ్వర్థ నారాయణ ఈసీ హరీష్ ఈ పవన్ కుమార్ మారెప్ప ఉగ్గిరప్ప చంద్రశేఖర్ సిద్ధన్న తిరుపాల్ నాయుడు ఉమాశంకర్ మంజునాథ్ రుద్ర ప్రసాద్ మహబూబ్ బాషా రఫీ సురేష్ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు యానిమేటర్లు బూత్ కమిటీ కరీంనగర్లో తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డిచే అభివృద్ధి పనులకు శంకుస్థాప



వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భరత్ రెడ్డి

బళ్లారి, సెప్టెంబర్ 3(ప్రభాతవార్త):

బళ్లారి నగర ఎమ్మెల్యే నా రా భరత్ రెడ్డి బుధవారం నగరంలోని వివిధ వార్డులలో భూమి పూజ చేసి అనేక పనులకు ప్రారంభించారు. 20వ వార్డులోని మారుతి కాలనీలో రూ.20 లక్షల విలువైన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిల్ సభ్యుడు పేరం వివేక్, మాజీ మేయర్లు ఎం. రాజేశ్వరి, నాగమ్మ, కాంగ్రెస్ నాయకుడు సుబ్బరాయుడు, రాజు, రఘు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. వార్డు నంబర్ 09లోని డి.సి. కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం 2 పనులు (రూ. 9.52 లక్షలు మరియు రూ. 11.13 లక్షలు) ప్రారంభించారు. వార్డు కౌన్సిల్ సభ్యుడు జబ్బార్, ఎపిఎంసి అధ్యక్షుడు కట్టెమనే నాగేంద్ర, మాజీ మేయర్ ఎం. రాజేశ్వరి, కౌన్సిల్ సభ్యులు రామాంజనేయ, కాంగ్రెస్ నాయకుడు హున్నప్ప, హగరి గోవింద, సుబ్బరాయుడు మరియు ఇతరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. అదేవిధంగా, రూ. 8వ వార్డు నంబర్ ఆంద్రాలు గ్రామంలో వర్షపు నీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి 80 లక్షల రూపాయలతో భూమి పూజ చేసి ప్రారంభించారు. అదేవిధంగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5 కొత్త గదుల నిర్మాణానికి రూ.98 లక్షలతో పనులను ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యుడు రామాంజనేయతో సహా పలువురు స్థానికులు పాల్గొన్నారు.ఆంద్రాలు గ్రామంలోని మసీదులో ముస్లిం సంఘాల నాయకులు ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి మరియు ఇతరులను సత్కరించారు.

# చింతచెట్టుకు ఉరి వేసుకుని టిడిపి కార్యకర్త మృతి

గోరంట్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

మండలంలోని బూచేపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ (49) అనే టిడిపి కార్యకర్త చింతచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. మృతునికి భార్య సుజాతతో పాటు ఇద్దరు పిల్లలు వున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బూచేపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ గత కొన్ని రోజులుగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఒక టీ దుకాణాన్ని నిర్వహించుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే బుధవారం రోజువారి కార్యక్రమంలో భాగంగా తన భార్యతో కలిసి హోటల్‌లో వుంటూ పాలసముద్రం వద్ద గల గ్రేట్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో చదువుతున్న తన కుమారున్ని పలకరించి అనంతరం స్వగ్రామానికి వెళ్లి వస్తానని వారికి చెప్పి వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే స్వగ్రామంలో ఊరికి దాదాపు కిలోమీటర్ దూరంలో గల పెద్ద తూగుండు వద్ద గల సొంత పొలం వరకు ద్విచక్రవాహనంలో వెళ్లి చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల విచారణలో వాస్తవ విషయాలు వెలుగు చూడాల్సి వుంది.

